హైదరాబాద్ వార్త

శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవస్థానంలో అన్నకూట్

బేగంపేట నవంబరు 6,ప్రభాతవార్త



శ్రీలక్ష్మీ నారాయణస్వామి

సికింద్రాబాద్ జనరల్ బజార్‌లో ఉన్న అతిపురాతనమైన శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవ స్థానంలో బుధవారం అన్నకూట్ కార్యక్ర మం నిర్వహించారు.ప్రతి సంవతరం కార్తీక మాసం శుద్ధ పంచమి నాడు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నకూట్ కార్యక్రమం నిర్వహి స్తుంటారు.అన్నకూట్ కార్యక్రమంలో భాగంగా పోటు (వంటశాల) వండిన పులిహోర, లడ్డూ,బూందీ, దద్దోజనం,క్షీరాన్నం, కదంబం,తదితర నైవేద్యాలను పూర్తిగా స్వామి వారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని భక్తులకు శాత్తుమురైగోష్టి (సహ పంక్తి)లోప్రసాద వితరణ చేసారు.ఈ అన్నకూట్ కార్యక్ర మానికి సికింద్రాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అనువంశిక ధర్మకర్తల సహకారంతో ఆలయ కార్యనిర్వహ ణాధికారి కొమ్మాలు చేసారు.ఈ సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు గుమిడెల్లి శ్రీనివాస్ గుమిడెల్లి రవీందర్‌లు మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పర మాత్ముడు గోవర్ధన్ గ్రామంలో దేవేంద్రుని అగ్రహం నుండి గ్రామస్తులను కాపాడేందుకు తన చిటికెన వేలుతో గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తి ఏడు రోజుల పా టు వారిని కాపాడటానికి అందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు తమ తాహ తు మేరకు వివిధ రకాల ఆహార పధార్థాలను తయారు చేసి ఆయ నకు పెట్టారు. అందువల్ల ప్రతి కార్తీక పంచమి నాడు స్వామి వారికి ఇలా అన్నకూట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలియజేసారు.

సర్వేపై అపోహలు వద్దు.. అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

-ఆటంకాలు కల్పించాలని చూస్తే చట్టపరమైన చర్యలు

-జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

ఎన్యూమరేటర్లకు కిట్ అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమ గ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఈ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈమేర కు బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయ ర్ శ్రీలతతో కలిసి సర్వేను లాంఛనంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సర్వే ప్రారంభమైందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా ఈనెల 30 వ తేదీ వరకు సర్వే జరుగుతుం దని, ముందుగా ఎన్యుమరేటర్ బ్లాక్ గా గుర్తిం చిన మ్యాప్ ప్రకారంగా ఇళ్లను సర్వే చేసి స్టికర్ వేసి ఇంటి యజమానులకు సమగ్ర కుటుంబ సర్వే పై సమాచారం ఇచ్చి, 9వ తేదీ నుండి ఇం టింటి కుటుంబ సమగ్ర వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఒక్కో ఎన్యూమరేటర్ కు 150 ఇండ్లు కేటాయించారని, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకో వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవి ష్యత్ లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకా ల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే తో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగ వని, మంచి వాతావరణంలో సర్వే జరగాలని, అందుకు యావత్ సమాజం, స్వచ్ఛంద సంస్థ లు, అన్ని కుల సంఘాలు, ప్రతి పక్ష నాయకు లు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూ డదని, అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాల ని సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచార సేకరణ అధికారికి పూర్తిగా సహకరించి సమగ్ర సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. గ్రేటర్ హైదరాబాద్ లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యూమరే టర్లను, 1728 మంది సూపర్ వైజర్లను నియ మించినట్లు మంత్రి తెలిపారు. సర్వే సమయంలో ఎన్యూమరేటర్లు ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు.

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ..ఎన్యుమరేటర్లు వారికి కేటాయిం చిన ఇంటింటికి వెళ్లి ఓపికగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఎన్.జి.ఓలు, ప్రజా ప్రతినిధు లు, అన్ని వర్గాల ప్రజలు సర్వేకు సహకారం అం దించాలని కోరారు. అనంతరం ఎన్యు మరేటర్లకు సర్వేకు సంబంధించిన సామాగ్రి కిట్ లను మంత్రి, మేయర్, డిప్యూటీ మేయర్, కలె క్టర్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడి షనల్ కమిషనర్ ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, స్నేహ శబరీష్, అలివేలు మంగతా యారు, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిష నర్లు అనురాగ్ జయంతి,జోనల్ ఫైనాన్స్ అడ్వై జర్ శరత్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రజినీ కాం త్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనులపై చట్టరీత్యా చర్యలు

ఉల్లంఘనులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త : నాంపల్లి పోలీసులు తమ పైఅధికారుల ఉత్తర్వుల మేరకు బుధవారం నాంపల్లి పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని ఉల్లంఘనులు హెల్మెట్ లేకుండా, రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌లకు పాల్పడుతున్నందుకు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సెంట్రల్ అండ్ ఈస్ట్‌జోన్ ట్రాఫిక్, హైదరాబాద్ సిటీ మహమ్మద్ మజీద్ తెలిపారు. నాంపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో నాంపల్లిలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులు, రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించి, ఈ ఉల్లంఘనల వలన జరిగే నష్టాలను, కష్టాలను వారికి వివరించి నిబంధనలు తప్పక పాటించాలని, లేకపోతే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మహమ్మద్ మజీద్, ట్రాఫిక్ సిఐ నాంపల్లి, ఎస్ఐ ఎం.మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాక ట్రాఫిక్ ఎడ్యుకేషన్ వ్యాన్, టిటిఐ సిబ్బంది ఏఆర్ వద్ద ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన యాదవులు

యాదవుల పండగ సదర్ సమ్మేళనంను రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యావాదాలు తెలుపుతున్న యాదవులు.

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : యాదవులు అంగరంగ వైభవంగా జరుపుకునే "సదర్ సమ్మేళనం"ను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి బుధవరం అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అధిక సంఖ్యలో ఉన్న యాదవ కులస్థుల నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, అలాగే నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం ఇవ్వాలని సిఎంను కోరుతున్నామన్నారు. తెలంగాణలో బిసి కుల గణన చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వంకు కూడా ప్రత్యేక కృజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని జిల్లాల యాదవ మహాసభ అధ్యక్షులతో కలిసి సీఎంను సన్మానిస్తామని వివరించారు. కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ ప్రత్యేక చొరవ తీసుకొని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కుల గణన చేపట్టడం వలన బిసిలకు మేలు జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, రవీంద్రనాథ్ యాదవ్, రమేష్ యాదవ్, రాజేందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, హరిబాబు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, లడ్డూ యాదవ్, జగన్ యాదవ్, యశ్వంత్ యాదవ్, మహేందర్ యాదవ్, విజ య్ యాదవ్, మనీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరం..బహురూపం..!

-వివిధ రకాలుగా మోసం చేస్తున్న మాయగాళ్లు

-ఈపడాదిలో 23శాతం పెరిగిన నేరాలు

-అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త: కంటికి కనపడరు..కన్నమేస్తారు ..మారుతున్న కాలానుగుణంగా ఆధునిక పరిజ్ఞానం కూడా కొంతపుంతలు తొకు ్తతోంది. అదేస్థా యిలో నేరాలు కూడా దడ పుట్టిస్తున్నాయి. బ్యాంకు ఏటీఎంకార్డు మనదగ్గరే ఉంటుంది..కానీ ఖాతాలో నగదు ఖాళీ అవుతుంది. ఫేస్ బుక్ మనం వాడకపోయినా..మన అకౌంట్ పేరిట పోస్టులుపెడు తుంటారు. మెయిల్ పాస్‌వర్డ్‌లు,అన్నీ హ్యాక్ చేస్తుంటారు వారే సైబ ర్‌నేరగాళ్లు..మనం ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఇబ్బందులు తప్పవు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయి. మొన్న టివరకు ఇళ్లలో,షాపుల్లో,బ్యాంక్ ఎటిఎంలలో దోపిడీకి పాల్పడే దొంగలు వాటికి స్వస్తి పలికి సాంకేతికరంగంలో వచ్చిన నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని సైబర్ నేరాలకు పాల్పడుతూ పోలీ సులకు సవాళ్లు విసురుతున్నారు. ఎందుంటారా..గత సంవత్సర కాలంలో నమోదైన సైబర్‌నేరాలు గతంకంటే 23శాతం పెరిగాయని నగర పోలీసులు తెలుపుతన్నారు. పెరుగుతున్న సాంకేతికత సాధా రణ ప్రజానీకానికి ఎంత ఉపయోగపడుతుందో..నేరస్థులు కూడా అదేస్థాయిలో ఉపయోగిస్తున్నారని తెలుపుతున్నారు. కేటుగాళ్ల భారి న పడకుండా ఉండేందుకు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి స్ప ష్టమైన అవగాహాన ఉండాలని, అజాగ్రత వహించొద్దని సూచిస్తు న్నారు. ఈఏడాది సైబర్ నేరాలపై సిబ్బందికి మరింత శిక్షణ ఇవ్వ డంతోపాటు ఆధునిక టెక్నాలజీ వినియోగించుకుని సైబర్ నేరాలను తగ్గిస్తామని తెలుపుతన్నారు. ఇంటర్నెట్ వినియోగం పెరిగిన ప్రస్తు త తరుణంలో సైబర్ సెక్యూరిటీపై ప్రజలు సరైన అవగాహాన లేక పోవడం సైబర్ నేరస్తులు సులభంగా మోసం చేయడానికి అవకాశం ఏర్పడిందని తెలుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ విని యోగించేవారు 53నుండి 55శాతం ఉన్నారని, మనదేశంలో ఇంట ర్నెట్ వినియోగదారులు 35శాతం ఉన్నారని వీరిలో అత్యధికులు వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సోషల్‌మీడియాను వినియోగిస్తున్నార న్నారు..మూడేళ్లుగా ఈకామర్స్ విధానం విపరీతంగా ప్రాచుర్య పొందిందని..ఇంటర్నెట్ వినియోగించే వారిలో 50నుండి 52శాతం మంది ఈకామర్స్ ద్వారా షాపింగ్ చేస్తున్నారు. ఇటువంటి వారు ఆన్‌లైన్ ద్వారా నగదు చెల్లింపులు జరిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హ్యాకర్లు నేరగాళ్లు మోసానికి పాల్పడే అవకాశం ఉందన్నారు. సోషల్ మీడియాలో ఎడాపెడా ఫోటోలు పోస్ట్ చేయడం..సమాచారాన్ని పంపించడంతో ఆసమాచారాన్ని ఉపయోగించి మహిళలపై వేధింపులకు పాల్పడుతు న్నారని వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహాన పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుం టామని తెలుపుతున్నారు.

లింకు పంపి..డేటా మొత్తం చోరీ

ఫేక్‌బుక్, ట్విటర్, ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్లను హ్యాక్‌చేస్తూ వ్యక్తిగత వివరాలు చోరీ చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు నగరంలో రెచ్చిపోతున్నారు. వివిధ అకౌంట్ల ద్వారా ఆకర్షణీయమైన ఫోటోలతో నకిలీ యుఆర్ఎల్‌ను పంపిస్తున్నారు. సదరు యుఆ ర్ఎల్‌ను క్లిక్‌చేస్తే వెంటనే ఆయా ఖాతాలను పూర్తిగా తమన ఆధీనం లోకి తీసుకుంటున్నారు. ఆతర్వాత పాస్‌వార్డ్ మార్చేసి అందులో ఫోటోలను సేకరించి బ్లాక్‌మెయిల్‌లకు పాల్పడుతున్నారు. ముఖ్యం గా సైబర్‌నేరాలపై అవగాహాన లేని అనేక మంది ఈనేరగాళ్ల ఉచ్చు లో చిక్కుకుంటున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, ట్విటర్, ఖాతాకు లాక్ వేయని వారు మాత్రమే సైబర్ నేరగాళ్లకు సులువుగా దొరుకు తున్నారు. ఒకసారి ఖాతా హ్యాక్ అయితే ఫోన్‌లోని సమాచారంతో పాటు, వాట్సాప్ కాంటాక్ట్ లిస్ట్, ఫోన్ కాంటాక్ట్ లిస్ట్ గ్యాలరీలోని కుటుంబసభ్యులతో సహా హ్యాకర్ల చేతికి వెళ్ళిపోతాయి. అసభ్య కం మైన ఫోటోలను ఖాతాలో పోస్టు చేయడం, మీరు అడినట్లే బంధు వులు, స్నేహితులకు మెసేజ్‌ల ద్వారా డబ్బులు అప్పుగా అడటం వంటివి చేస్తున్నారు. విషయం తెలుసుకులేని కొందరు ఖాతాదా రులు హ్యాకర్లకు లొంగిపోతున్న సంఘటలను వెలుగు చూస్తున్నా యి. ముఖ్యంగా మహిళల నకిలీ ప్రొఫైల్స్ సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయడం, ఎస్ఎంఎస్-ఈమెయిల్-కాల్స్ సంబంధిత నేరాలు ,మ్యాట్రిమోనియల్ మోసాలు, ఉద్యోగాల పేరిట మోసాలు జరు గు తున్నాయి. ముఖ్యంగా హ్యాకింగ్, ఏటిఎం, డెబిట్ క్రెడిట్ కార్డు మోసా లు,పెట్టుబడుల పేరుతో ఎక్కువయ్యాయి. అలాగే ఆన్‌లైన్, కమ్యూన ల్,సినిమా అప్‌లోడ్స్ వంటి నేరాలు కొద్దిగా తగ్గుముఖం పట్టాయి.

ఎమ్మెల్యే ఇంటి నుంచి సర్వే ప్రారంభం

-అధికారులకు కుటుంబ సభ్యుల వివరాలు తెలిపిన ఎమ్మెల్యే

- ప్రజలు సహకరించాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ నవంబరు6, ప్రభాతవార్త : ఇంటింటి సమగ్ర సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరిం చాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్ర నగర్ సర్కిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో మొదటగా కు టుంబ సర్వే కార్యక్రమాన్ని ఎమ్మె ల్యే ఇంటి నుంచి ప్రారంభించారు. మైలార్‌దేవ్‌పల్లి ఎన్యూమరేటర్ నవనీత,ఎస్‌హెచ్‌బి సభ్యులతో కలిసి డిసి రవి కుమార్ ఎమ్మెల్యే సర్వే గురించి వివరించారు. అనం తరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి ఆయన ఇంటికి స్టిక్కర్ అంటించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు పరిచి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక ,రాజకీయ,విద్య, ఉద్యో గ,ఉపాధి,కుల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదలు పెట్టిందని పేర్కొన్నారు.సమగ్ర సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సర్వేకు వచ్చే అధికారులకు తమ వివరాలను తెలియజేసి సహకరించాలని సూచించారు.

ఉద్యోగులు సమయ పాలన పాటించకుంటే చర్యలు

-జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

-ప్రధాన కార్యాలయంలోని పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీ

-ఉద్యోగుల గైర్హాజరుపై ఆగ్రహం.. అన్నివిభాగాల హెచ్‌వోడీలతో సమావేశం

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

హైదరాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త: జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జిహెచ్ఎంసి ప్రధా న కార్యాలయంలోని పలు విభాగాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ముందుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బందిని ఏ సమయానికి వస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా అంటూ అడిగారు. కొన్ని సెక్షన్లలో కుర్చీ లు ఖాళీగా ఉండటంతో ఇంకా ఆఫీస్ కు రాలేదా అంటూ ప్రక్క సీటు వారిని అడుగగా టిఫిన్ చేయ డానికి వెళ్లారు అనడంతో ..టిఫిన్‌కి వెళ్లడమేంటీ అంటూ మేయ ర్ ప్రశ్నించడంతో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలన చేయాలని అడిషనల్ కమిషనర్ అడ్మిన్ నళిని పద్మావతి ని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి ఆలస్యం వచ్చిన వారికి ఏ చర్యలు తీసుకున్నారో నివేదిక పంపాలని అన్ని విభాగాలకు సర్క్యులర్ పంపించడం జరిగిందని, ఇప్పటి వరకు టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఎలాంటి నివేదిక పంపలేదని, మేయర్ కు అడ్మిన్ నళిని పద్మావతి వివరించారు. ప్రజావాణి లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ కు ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్య పరిష్కారం కాక ఫిర్యాదుదారులు తిరుగుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ సెక్షన్ లో కొంద రు పని పక్కన పెట్టి సెల్ ఫోన్ చూస్తుండడంతో మేయర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇంఛార్జి సిఎంఅండ్‌హెచ్ఓ ఏ సమయా నికి వస్తున్నారు అని సిబ్బందిని అడగడంతో జేసి శానిటేషన్ జోక్యం చేసుకొని ముషీరాబాద్ సర్కిల్‌లో ఏఎంఅండ్ హెచ్ ఓ గా పని చేస్తున్నందున అక్కడ పని పూర్తి చేసుకొని మధ్యాహ్నం వరకు ఇక్కడకు వస్తున్నారని మేయర్ కు తెలిపారు. రావడానికి ఒక సమయం అంటూ లేదా అని ప్రశ్నించడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు హెడ్ ఆఫీసుకు వస్తారని జేసి వేణుగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారు? ఎంత మంది పనిచేస్తున్నారని ఇంఛార్జి అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రాజును మేయర్ అడగడంతో 23 మంది మాత్రమే పని చేస్తున్నారని, కొందరికి ఇతర సర్కిళ్లకు కూడా ఇంఛార్జి బాధ్యతలు ఉన్నట్లు తెలిపారు. ఒక్కరిద్దరు ఫీల్డ్ లెవెల్ లో ఎక్కడ ఉన్నారో ఫోన్ చేయండి అని అడగడంతో శేరిలిం గంపల్లి ఫుడ్ ఇన్ స్పెక్టర్‌కు ఫోన్ చేయడంతో సక్రమంగా సమాధానం ఇవ్వక పోవడంతో మేయర్ అతని పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెడ్ ఆఫీస్ కు వచ్చి కలవాలని ఆదేశించారు. అనంతరం వెటర్నరీ విభాగంలో పరిశీలించారు. కార్యాలయానికి సిబ్బంది సకాలంలో హాజరు అవుతున్నారా అంటూ ప్రశ్నించ డంతో సిబ్బంది కార్యాలయానికి తొందరగానే వస్తున్నామంటూ చెప్పడంతో మేయర్ వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆతర్వా త అన్నివిభాగాల హెచ్‌వోడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఉద్యోగులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. ఇంతకు ముందు కూడా రెండు సార్లు అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేయ డం జరిగిందని, ఆయా విభాగాల సిబ్బంది ఉదయం 10:30 వరకు రావాలని, గ్రేస్ టైం మరో 10 నిమిషాలు ఉంటుందని, 10:40 నిమిషాల వరకు ఆఫీస్ కు రాని సిబ్బందికి ఒక మా సంలో మూడు లేట్ లకు గాను ఒక క్యాజువల్ లీవ్ కట్ చేయ డం జరుగుతుందని, క్యాజువల్ లీవ్ లేనట్లైతే ఈ.ఎల్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల నివేదిక అందజేయాలని జీహెచ్ఎంసిలోని అన్ని విభాగాలకు మేయర్ ఆదేశాలు జారీచేసినట్లు మేయర్ తెలిపారు.

అలరించిన సత్యహరిశ్చంద్రీయం పౌరాణిక పద్యనాటకం

సత్కారం పొందిన పద్యనాటక కళాకారులతో విశేశ్వరరావు, వీరేంద్ర, రాంప్రసాద్, జయంత్ తదితర అతిథులు

నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త : శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి నిర్వహణలో అలకాపురి శ్రీసాయి ఆలయ కమిటీ సౌజన్యంతో శ్రీసాయి బ్రహ్మోత్సవాల సందర్భంగా సత్యహరిశ్చంద్రీ యము పౌరాణిక పద్యనాటకం అత్యంత అద్భుతంగా ప్రదర్శించబడి వీక్షకు లను, భక్తులను ఎంతగానో అలరించి ఆకట్టుకుని వారి ప్రశంసలందుకుంది. బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచన, ఎన్.భాస్కర్‌రావు సంగీతం, పరమేశ్వర్ అలంకరణ, మల్లాది శ్రీసాయి హరీష్ సహకారంలో ప్రదర్శింపబడిన ఈ పద్యనాటకంలో హరిశ్చంద్రుడుగా మంగపతిరావు, చంద్రమతిగా సురభి జ్యోతి, లోహితాస్యుడు తనుశ్రీ, నక్షత్రకుడు బి.నారాయణస్వామి, కాలకాసి కుడు మల్లాది వెంకటరమణ, కేశవుడు మూర్తి, జనార్దుడుగా ఎం. రామ్మోహన్‌రావు తదితరులు వారివారి పాత్రల్లో జీవించి రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు ఆలయ కమిటీ అధ్యక్షుడడు విశ్వే శ్వరరావు, వి.వీరేంద్ర, కె.రాంప్రసాద్, ఆలయ ప్రధాన పూజారి జయంత్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ పద్యనాటకం తెలుగువారి సొంతం.... సొత్తు అన్నారు. అలాంటి పద్యనాటకాన్ని కాపాడుకొని ప్రోత్సహించాల్సిన బాధ్యత యావత్ తెలుగుజాతిపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా యు వత మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలపట్ల అవగాహన పెంచుకొని వాట ని ఆదరించి ప్రోత్సహించాలని సూచించారు. అప్పుడే జాతికి గౌరవంతో పాటు ఫరిడవిల్లుతాయని తెలిపారు. చివరిగా సత్యహరిశ్చంద్రీయము పద్య నాటకంలో నటులందరినీ ఎంతగానో అభినందిస్తూ ఘనంగా శాలువాతో సత్కరించారు.

ప్రత్యక్షంగా వింటేనే సంపూర్ణ అవగాహన : విసి ప్రొ. కుమార్

ప్రొ.సూర్యదనం జయ్‌ను సన్మానిస్తున్న విసీ కుమార్ మొలగారం

తార్నాక, నవంబర్ 6 ప్రభాతవార్త: బోధనా రంగంలో ఎంతో సాంకేతికత వచ్చినప్పటికి, తరగతి గదిలో టీచర్ బోధించే విషయాన్ని ప్రత్యక్షంగా విన్నప్పుడు మాత్రమే సంపూర్ణ అవగాహణ ఏర్పడుతుం దని ఓ.యూ వీసి ప్రొ.ఎం.కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్‌లో ప్రొ.సాగి కమలా శర్మ అధ్యక్షతన జరిగిన విశ్వవిద్యాలయాలకు ఉపాధ్యక్షులుగా ఎంపికైన తెలుగు శాఖ ఆచార్యుల అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన విసీ ప్రొ.కుమార్ మొలగారం మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. తెలుగు శాఖలో పనిచేసి ఇటివలే ఉపా ధ్యక్షులుగా నియమించబడిన ప్రొ.వెలుదండ నిత్యానందరావు,ప్రొ. సూర్య ధనంజయ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రొ.సాగి కమలాశర్మ మాట్లాడుతూ తెలుగు శాఖ వివిధ విశ్వవిద్యాలయాల కు వీసీలను తయారు చేసే కర్మాగారమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.కశీం, ప్రిన్సిపల్ ప్రొ.సైదా తలత్ సుల్తానా, వైస్ ప్రిన్సిపల్ డా.బీనవేణి రాములు షెఫర్డ్, ఒ.యూ పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొ.రాములు, డా.యేలే విజయలక్ష్మి, డా.ఎస్.రఘుతో పాటు వివిధ శాఖల ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమాన్ని బుధవారం మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమీషనర్ సాబేర్ అలి, ఎన్ఎంసి ఆయా విభాగాల అధిరులతో కలిసి 12వ డివిజన్ పరిధిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుల సమగ్ర సర్వే నిర్వహించి రానున్న రోజుల్లో ప్రభుత్వం పలు పథకాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని తెలిపారు. వివిధ పథకాలకు ఎవరు అర్హులో తెలుసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్ ఆలపించిన గేయ రామాయణం ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త:

ప్రఖ్యాత గజల్ గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ హిందీ భాషలో, స్వరపరచి అలపించిన "గేయ రామాయణాన్ని" విదుర ఆశ్రమ పీఠాధిపతి కుమారానంద గిరి మహారాజ్ బుధవారం అయోధ్యలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కుమారానంద గిరి మహారాజ్ మాట్లాడుతూ డా.గజల్ శ్రీనివాస్ రామాయణాన్ని 17 నిమిషాల నిడివిలో గేయ రూపంలో సామాన్య ప్రజలకు ,భక్తులకు అర్థమయ్యేలా రూపొందించడం అభినందనీయం అని ప్రశంసించారు.అలాగే గేయాన్ని రచించిన కల్నల్ తిలక్ రాజ్ జలంధర్ ను అభినందించారు. అనంతరం గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గేయ రామాయణం పరమ పవిత్రమైన పుణ్య క్షేత్రం అయోధ్య లో ఆవిష్కరణ జరగడం తన పూర్వ జన్మ సుకృతమని, ఐదువేల సంవత్సరాల ఘన చరిత్రతో గిరి సంప్రదాయం కలిగిన విదుర ఆశ్రమ పీఠాధిపతి కుమారానంద గిరి మహారాజ్ దివ్య హస్తాలతో ఈ గేయ రామాణం లోకార్పణం కావడం ఒక గొప్ప దివ్య అనుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ త్రిపాఠి, అంకిత్ తివారి,బుల్బుల్ పాండే, మెడికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు సమగ్ర కులగణన చేపట్టాలి

-డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేశ్‌గౌడ్

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కూడా జనగణనతో పాటు సమగ్ర కులగణన చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి బొంగు వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఓబీసీ కులాల జనాభా, చట్ట సభలలో బీసీ రిజర్వేషన్‌లు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేయడం యావత్ తెలంగాణ ప్రజలు హర్షించి సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. కులగణనలో బీసీ కులాల ప్రజలు, యువకులు, ఉద్యోగస్తులు, మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, కులగణన సర్వేలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలందరు ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. కులగణన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 139 బీసీ కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికి వచ్చే సిబ్బందికి సమగ్ర కులాల వివరాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ఆటంకాలు సృష్టించే ఆధిపత్య కులాల శక్తుల పట్ల బీసీ కులాల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా సమగ్ర కులగణనను వ్యతిరేకిస్తున్న బీసీని బీసీ కులాల ప్రజలు నిలదీయాలని,రాష్ట్రంలో బిజెపి,బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో కులగణన కార్యక్రమం ప్రారంభం

ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 6ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. గాంధీనగర్‌లోని వార్డు కార్యాలయంలో ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ ఖాదర్‌మోయినోద్దీన్, ఏఈ మురళీ, బిఆర్ఎస్ డివిజన్‌అధ్యక్షుడు రాకేశ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ముఠానరేశ్, శ్రీకాంత్, పున్నరాజ్‌మోహన్, నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, పాశం రవి, వంశీ, కుమారస్వామి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో బుధవారం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మోహియుద్దీన్, టాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సర్వే కార్యక్రమానికి అధికారులు అడిగే ప్రతి ప్రశ్నలకు సరైన వివరాలను ప్రజలందరు అందించాలని కోరారు. మొదటి విడతగా మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ నివాసంలో ఈ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సికింద్రాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్తః గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చిలకలగూడ పోలీసులు స్వాధీనం చేసుకొని గాంధీ ఆస్పత్రి మార్చూరికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి ఆస్పత్రి అవుట్ పేషెంట్ బ్లాక్ వద్ద పడి ఉండగా స్వాధీనం చేసుకున్నారు. మృతుడు ముదురు పింక్ కలర్ జాకెట్, నలుపురంగు ప్యాంట్ ధరించాడు. సంబంధికులు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను అందించాలి

-రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి

రవీంద్రభారతి, నవంబరు 6 ప్రభాతవార్త : నేటి సమాజంలో మంచి, మానవత్వం, మానవీయ విలువలు కోల్పోయి అనేక అఘాయిత్యాలు, నేర ఘోరాలు జరుగుతూ పరిస్థితులు అల్లకల్లోలంగా పరిణమిస్తున్నాయని, అందుకే విద్యా సంస్థల తమ విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి అన్నారు. విద్యార్థులు వీటితోపాటు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో గొప్పగా రాణించాలని, సమకాలీన మార్పులనుబట్టి ఉద్యోగావకాశాలు, వ్యాపారానికి కావాల్సిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని, యువత తమలోని స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని అభిప్రాయపడ్డారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ఘనంగా జరిగిన తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.బాలకిష్టారెడ్డి విశిష్ట అతిథులు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రాధికారి డా. కమతం శ్రీనివాస్, తపస్య విద్యాసంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తదితరులతో కలిసి పట్టభద్రులైన 800మంది విద్యార్థులకు పట్టాలను అందజేసి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యువత పాటుపడాలని బాలకిష్టారెడ్డి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కువగా డాక్టర్, ఇంజనీరింగ్ కోర్సులలో చేర్చేందుకే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, కానీ వాటిలోకంటే కామర్స్ కోర్సులలో ప్లేస్‌మెంట్లు అధికంగా ఉంటాయని గ్రహించాలని సూచించారు. అతితక్కువ కాలంలోనే తెలంగాణ రాష్ట్రంలో తపస్య కళాశాలలను ఏర్పాటుచేసి ఎక్కువ మంది విద్యార్థులను అత్యుత్తమ గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దిన ఘనత యాజమాన్యానికే దక్కుతుందని అభినందించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు, యువతే దేశసంపదని, వారి అభ్యున్నతే దేశం అన్నిరంగాల్లో పురోగమించడానికి అవకాశముంటుందని, అందుకు అనుగుణంగా వారు తమ గమ్యాలను తీర్చిదిద్దుకొని ముందుకు సాగాలని కోరారు.

పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న బాలకిష్టారెడ్డి, శ్రీనివాస్, శ్రీహరి తదితర అతిథులు

వాసవి మహిళలకు చేసిన సేవలు మరువలేనివి

వాసవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:

మహిళల అభ్యున్నతి, సంక్షేమ కోసం స్వర్గీయ పుల్లూరి వాసవి చేసిని సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. భారత జాతీయ లోకదళ్ పార్టీ కార్యకర్తగా పనిచేసిన ఆమె అంచెలంచెలుగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన వాసవి నిరంతరం మహిళల హక్కుల కోసం, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడ్డారని వక్తలు చెప్పారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన వాసవి ప్రథమ వర్ధంతి సభలో పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యామ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం ఆమె జిల్లాల్లో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, ఆమె మన మధ్యలేకపోవడం పార్టీకి తీరని నష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు వారు ఆమె చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారుడు పి.సంకీర్త్, నాయకులు రాజు, సాల్‌మాన్ రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మూసీ బాధితుల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ సంతకాల సేకరణ

మూసీ బాధితుల కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పాశం యాదగిరి

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: మూసీనది బాధితులకు మద్దతుగా ఆమ్ ఆద్మీ పార్టీ బుధవారం లిబర్టి వద్దగల పార్టీ కార్యాలయం ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి ప్రారంభించి మాట్లాడారు. మూసీని అత్యంత కలుషితమైన నదుల్లో ఒకటిగా మార్చిన ఫార్మా మాఫియాను కూల్చివేసి, అనంతరం పేదలకు పునరావాసం కల్పించిన తరువాతే పేదల ఇళ్ళు కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మూసీ నది పునరుజ్జీవం కోసం నదీ తీర జనాభాకు హాని కలిగించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. మూసీ సుందరీకరణ అమలుపై అఖిల పక్ష పార్టీల కమిటీ వేసి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర రాము గౌడ్, హేమ జిల్లోజు, దర్శనం రమేష్, సుధారాణి, సునీత, జావీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో బొడ్రాయి భూమి పూజ

బొడ్రాయి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న వి.హనుమంతరావు, సేవా సమితి ప్రతినిధులు

హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అంబర్‌పేట ప్రధాన రహదారిలోగల గాంధీవిగ్రహం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అంబర్‌పేట బొడ్రాయి (నాభిశిల) భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, సేవా సమితి ముఖ్యసలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఛైర్మన్ పింజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వికుల కాలం నుంచి వస్తున్నదని చెప్పారు. గ్రామ దేవతల పండుగలతోనే ప్రజలు క్షేమంగా ఉండాలని, బొడ్రాయి గ్రామానికి ధ్వజస్తంభం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రాజు, మల్లికార్జున్‌గౌడ్, చెంగిలి సుధాకర్, కిషోర్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆటో డ్రైవర్లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం మీద బురదజల్లాలనే ఉద్దేశంతో ఇందిరాపార్కు వద్ద జరిగిన ఆటో డ్రైవర్ల ధర్నాలో పాల్గొని ఆయన నోట ఆటో డ్రైవర్ల సంక్షేమం అనే మాట దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అఖిల భారత అసంఘటిత కార్మికులు అండ్ ఉద్యోగుల కాంగ్రెస్ విమర్శించింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఆటో డ్రైవర్లనుగాని, ఆటో సంఘాల నాయకులను కాని గేటు దగ్గరకు రానీయకుండా చేసిన కెటిఆర్‌కు ప్రభుత్వం, పదవులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లు గుర్తుకు వచ్చారా అని కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కౌషల్ సమీర్, రాష్ట్ర ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ ప్రశ్నించారు. ప్రతి పక్షాల వలలో, వారి మాయ మాటలలో ఆటో సంఘాల నాయకులు పడరాదని, ఆటో డ్రైవర్లను అడ్డుపెట్టుకుని కెటిఆర్ తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నించడం సిగ్గు చేటని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రైవర్లకు అన్నిరకాలుగా న్యాయం చేయడానికి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నదని, ఈ తరుణంలో ప్రభుత్వంపై బురదచల్లె బిఆర్ఎస్ నాయకుల మాటలు ఎవరూ నమ్మరని వారు స్పష్టం చేశారు.

తార్నాక డివిజన్‌లో సామాజిక ఆర్థిక సర్వేను ప్రారంభించిన డిప్యూటీ మేయర్

తార్నాక, నవంబర్ 6 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సామాజిక ఆర్థిక సర్వేను నగర డిప్యూటీమేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి తార్నాక డివిజన్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ సర్వేద్వార ప్రజల ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, వృత్తి రంగాల సమాచారం తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేకు మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సుభాష్, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ హేమలత, శానిటేషన్ డిఈ. వెంకటేష్, డిపిఓ శ్రీవాణితో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఒలింపిక్స్‌లో పథకం సాధించాలి

-రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ సాయి రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 6,ప్రభాతవార్త:

తెలంగాణ నుంచి మంచి అథ్లెట్స్ ను తయారు చేసి జాతీయ, అంతర్జాతీయ,ఒలింపిక్స్ లో పథకాలు సాధించేయాలని కోచ్ గా తన కోరిక అని రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ సాయిరెడ్డి అన్నారు. అండర్16 మెన్స్‌లో సాయి రెడ్డి వద్ద శిక్షణ పొందిన అమ్లాన్ బోర్గేహ్ణ అనే అథ్లెట్ 100మీటర్,200 మీటర్ పరుగుపందెంలో నేషనల్ రికార్డ్ సాధించిన అనంతరం తన మాజీ కోచ్ సాయిరెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా తన మాజీ విద్యార్థి అమ్లాన్ బోర్గేహ్ణ ను కోచ్ సాయి రెడ్డి ఘనంగా సత్కరించారు.శాలువా, పుష్పగుచ్చాలు అందించి మొమెంటో తో సత్కస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ సాయి రెడ్డి మాట్లాడుతూ.. తన వద్ద శిక్షణ పొందిన విద్యార్థి ఇండియా స్థాయిలో రికార్డుల నెలకొల్పడం తనకు గర్వంగా ఉందన్నారు. అమ్లాన్ బోర్గేహ్ణ ఎంతో పట్టుదలతో శిక్షణ పొందేవారని, ఒక అథ్లెట్ గా అద్భుతమైన క్రమశిక్షణ కలిగి ఉండి ఈ స్థాయికి ఎదిగాడని అన్నారు. అమ్లాన్ బోర్గేహ్ణ ఇప్పుడు రిలయన్స్ ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్నారని, భవిష్యత్ లో జాతీయ, అంతర్జాతీయ,ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నుంచి మరింత మంది అథ్లెట్స్ పథకాలు సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బిజెపి ప్రధాన కార్యదర్శి (సంస్థ) బి.ఎల్.సంతోష్‌ను కలిసి దీపావళీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిజెపి నాయకులు ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త : బిజెపి ప్రధాన కార్యదర్శి (సంస్థ) బి.ఎల్.సంతోష్‌ను కలిసి చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం దారుషిఫా ప్రాంతానికి చెందిన తెలంగాణ బిజెపి మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌లో "సమగ్ర ఇంటింటి సర్వే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కుల గణన చేపట్టి జనాభా దామాషా మేరకు భవిష్యత్తులో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించేందుకు శ్రీకారం చుట్టారని వివరించారు. కుల గణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలబడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మీ ఇళ్లకు మున్సిపాలిటీ నుంచి నియమించిన ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించేందుకు వస్తారని, వారికి మీ పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని సూచించారు. సమాజంలో వెనుకబడ్డ కులాల ప్రజలందరికి ఈ సమగ్ర సర్వే భవిష్యత్తులో చాలా ఉపయుక్తంగా మారుతుందన్నారు. తెలంగాణను వేగంగా అభివృద్ధి చేసేందుకు, విశ్వనగరంగా తీర్చి దిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రేయింబవళ్లూ కష్టపడుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, పత్తిశ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కె.లక్ష్మి ప్రవల్లిక కిరణ్, గోపాల సునీత గణేష్, అమరేందర్‌రెడ్డి, మేనేజర్ యోగేష్, సీనియర్ నాయకులు పి.చంద్రవేఖర్‌రెడ్డి, టి.మల్లేష్ ముదిరాజ్, యం.గండయ్య ముదిరాజ్, ఎల్.పాపిరెడ్డి, హరి శంకర్, వేణుగౌడ్, పి.రమేష్, ఆర్.యాదగిరి పాల్గొన్నారు.

కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి సర్వే సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

మహారాష్ట్ర ఎన్నికల్లో పద్మశాలీల అభ్యర్థుల విజయం కోసం కృషి చేద్దాం

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: మహారాష్ట్ర, సోలాపూర్ మరాఠా ఎన్నికల్లో పోటి చేస్తున్న ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున పద్మశాలీలు తరలివెళ్ళి గెలుపుకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిద్దామని అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బోల్ల శివశంకర్, సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాధం, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు పుట్ట పాండురంగం తదితరులు మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు పద్మశాలి చేనేత బిడ్డలు టిక్కెట్లు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. ఆ ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మన అందరిపైన ఉందని, ఇందుకోసం ఆ నియోజకవర్గల్లో మన తెలంగాణ పద్మశాలీలు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేపడతామన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేద్దామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బోల్ల శివశంకర్

సమగ్ర సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

-చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న

చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ తమ పూర్తి సహకారాన్ని అందించాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు.చార్మినార్ జోన్ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఆయన బుధవారం డిప్యూటీ కమిషనర్లుతో కలిసి పరిశీలించారు. బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ నివాసాలకు వెళ్లి సర్వేపై ఆయన ఇద్దరు ఎమ్మెల్యేతో చర్చించిన అనంతరం వాళ్ల ఇంటికి సర్వేకి సంబంధించిన స్టిక్కర్లు అతికించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు కలగకుండ అవసరమైన సర్వే సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.మూడు వారాలు పాటు నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేకు ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించి తమ కుటుంబ వివరాలను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట,చార్మినార్,ఫలక్‌నుమా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సురేందర్,సరిత,అరుణ కుమారిలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న.అధికారులు

సారస్వత పరిషత్తు బాలల దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు

నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల ఉన్నత పాఠశాలల విద్యార్థుల

కులగణను సర్వేను పకడ్బందీగా చేపట్టాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

6వ వార్డు సీతారామ్ పూర్‌లో కులగణన సర్వేను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు జాయింట్ సిఈఓ పల్లవి, ఆర్.డిఓ.సాయిరామ్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, ఉపాధి రాజకీయ ఎన్నికల రిజర్వేషన్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. బుధవారం 6వ వార్డులోని సీతారామ్‌పురంలో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వే చేసే అధికారులు జాగ్రత్తగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే చేసిన ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను రికార్డులో జాగ్రత్తగా పొందు పర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎసికింద్రాబాద్ ఆర్‌డిఓ ఎసాయిరామ్, కంటోన్మెంట్ బోర్డు జాయింట్ ఎసిఈఓ పల్లవి విజయ్ వన్స్, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్, తిరుమలగిరి తహశీల్దార్ అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అజయ్, శ్రీకాంత్, శరత్, గౌతమ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వానికి అనూహ్య స్పందన : కార్పొరేటర్ కొంతం దీపిక

మారేడ్‌పల్లిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 6 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, పాలనను దృష్టిలో ఉంచుకొని యువత స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లి, కస్తూర్భాగాంధీ మహిళా కళాశాల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కళాశాలలో చదువుతున్న యువతులు, విద్యార్థులు సస్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, శ్రావణ్, ప్రశాంత్, నర్సింగ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

దేదీప్యమానంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవం

ఫౌండర్ చైర్మన్ పద్మా వెంకటేశ్‌ను ఘనంగా సత్కరించిన దైవజ్ఞశర్మ

జీడిమెట్ల, నవంబర్ 6, ప్రభాతవార్త

గాజులరామారంలో గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్ధలతో ఆగంరంగ వైభవంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. హరిహర నామస్మరణతో దీపాలు వెలిగిస్తుంటే సభా ప్రాంగణమంతా మరో కైలాసాన్ని పరిత పిస్తుందని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అన్నారు. నకిలేశ్వరిదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహిస్తున్న ఫౌండర్ చైర్మన్ నందు స్వామి, అఖిలేశ్వర్‌స్వామి, శివారెడ్డిలను కొనియాడారు. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కవి, గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ కోటి దీపోత్సవంలో భాగంగా రోజూ నిర్వహిస్తున్న సంస్కృతి కార్యక్రమాలు కనులవిందుగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని నాలుగవ రోజు కళా జాగృతి ఫౌండేషన్ వారు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు మంత్రముగ్ధుల్ని చేశాయన్నారు.

సైబర్ క్రైమ్ ప్రపంచాన్ని వణికిస్తోందని : ఎసిపి కృష్ణయ్య

ఎల్.బి.నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: సైబర్ క్రైమ్ ప్రపంచాన్ని వణికిస్తోందని,తెలంగాణలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఏసీపీ కృష్ణయ్య పేర్కొన్నారు. వాటిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఆంటీ నార్కోటిక్ బ్యూరోవ్యవస్థలను,నేరాలను తగ్గించడం కొరకు ఈ వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైబర్ జాగృథ్ దివాస్ సందర్భంగా నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆంటీ డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ప్రతి కాలనిలో రోజు సైబర్ నేరాలు అంటి డ్రగ్స్‌పై అవగాహన ప్రజలకు కల్పిస్తున్నామన్నారు.సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు.వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, విద్యార్థులు నేరాల జోలికి వెళ్లకుండా తమ భవిష్యత్‌ను కాపాడుకోవాలన్నారు.సెల్‌ఫోన్‌ను చదువుకు విజ్ఞానం కొరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రబుత్వం సైబర్ క్రైంకు ప్రత్యేకమైన వింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి సోషల్ రెస్పాన్సిబిలిటి అవసరమని, డ్రగ్స్ రహిత సైబర్ రహిత సమాజన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ సీఐ సూర్యనాయక్ పాల్గొన్నారు.

బహదూర్‌పుర నియోజకవర్గంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లను బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ కోరారు. బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని దూద్‌బౌలి డివిజన్‌లో బుధవారం జరిగిన ఇంటింటి సమగ్ర కటుంబ సర్వేలో ఆయన ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంబం తప్పకుండ వారి కుల,ఆర్థిక,విద్య.ఉపాది వివరాలను సర్వేలో నమోదు చేయించుకోవాలని తెలిపారు.తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై బీసీ కమిషన్ తప్పకుండ క్రిమినల్ కేసులు నమోదు చేస్తుందని ఆయన తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కులగణన సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం నుంచి ప్రారంభించిందని,సర్వే ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ ప్రభుత్వ భిక్షకాదు

-సికింద్రాబాద్ జిల్లా ఎబివిపి కన్వీనర్ బాలు

బేగంపేట నవంబరు 6,ప్రభాతవార్త

స్కాలర్‌షిప్స్ అనేది ప్రభుత్వం పెట్టే భిక్ష కాదని ,అది విధ్యార్థుల హక్కు అని సికింద్రాబాద్ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ బాలు అన్నారు.పదేళ్ల పాలనపై ప్రజా వ్యతిరేకతతో బీఆర్ఎస్ పాలనకు ప్రజలు ముగింపు పలికారని అన్నారు. ప్రజాపాలన తో సహా అనేక హమీలు అమలు చేస్తామంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పాలన అందించడంలో ఘోరంగా విఫలమైందని,విధ్యార్థుల సమస్యల పరిష్కారంలోనూ విఫలమైందంటూ ఆరోపించారు.ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి మిగిలిన హమీలను అమలు చేయడంలో చేతులెత్తేసిందని బాలు ఆరోపించారు.డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తామని,డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామంటూ గొప్పలు చెప్పిన ప్రభుత్వం అమలులో వైఫల్యం చెందిందన్నారు.నేడు ఎక్కడ చూసినా గంజాయి ఘాటు కన్పిస్తుందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రయివేటు విద్యాసంస్థల కార్పరేట్ దోపిడీని అరికడతామంటూ చెప్పి నేటికీ వారిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుందన్నారు.అనుమతులు లేకుండా విద్యావ్యాపారం చేస్తున్న వారిని నియంత్రించలేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలు శిధిలావస్థలో ఉన్నాయని,కనీస మౌళిక వసతులు లేని పరిస్థితి ఉందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధ్యార్థులకు దిశా

మాట్లాడుతున్న సికింద్రాబాద్ జిల్లా ఎబీవిపి కన్వీనర్ బాలు

నిర్దేశం చేస్తున్న సెల్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ 7500కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రాష్ట్రంలో స్కాలర్ షిప్,రీయింబర్స్‌మెంట్ ఆధారపడి దాదాపు 15లక్షల మందికి పైగా విధ్యను అభ్యసిస్తున్నారని,వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ 7500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని విధ్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ఏబీవీపీ విధ్యార్థులపై ప్రభుత్వం కేసులు నమోదు చేయడాన్ని బాలు ఖండించారు.విధ్యార్థుల సమస్యలు పరిష్కరించలేని పక్షంలో బాధిత విధ్యార్థుల అందిరితో కల్సి పోరాటాన్ని ఉధృతం చేస్తూ సెక్రటేరియట్ ముట్టడి చేయడానికి అయినా సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని బాలు హెచ్చరించారు.

రుద్ర అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్

అశోక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జగద్గిరిగుట్ట, నవంబర్ 6, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్‌ను జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ పజ్రా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలలో కాంగ్రెస్ దేశానికే ఆదర్శం

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త: అబద్ధాలు చెప్పటంలో కాంగ్రెస్ పార్టీ దేశానికే ఆదర్శమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ధ్వజమెత్తారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పాలన భేషుగ్గా ఉందని, కాంగ్రెస్ పాలన దేశానికే ఆదర్శంగా ఉందంటూ వ్యాఖ్యానించటం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, మేడిపల్లి శ్యాంసుందర్, బి.రాజు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యేముఠాగోపాల్‌అన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ టెక్స్‌టైల్ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహాతో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీ సన్నీ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు జహంగీర్, నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ప్రయోజనం కలగాలి : ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్తః ప్రభుత్వం తాజాగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేవల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరితే మంచిదని, ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో సమగ్ర ఇంటింటి, కుటుంబ సర్వే ప్రక్రియను పద్మారావు గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. అంతకు ముందు సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సర్వే నిర్వహణ తీరుతెన్నులపై జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు నేతృత్వంలోని అధికారులతో సమగ్రంగా పమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని తెలిపారు. సర్వే బృందాలు ప్రతి కుటుంబాన్ని సందర్శించాలని ఆయన సూచించారు. టీఆర్‌టీ కాలనీలోని నివాసాలను పద్మారావుగౌడ్, అధికారులు సందర్శించారు. కార్పొరేటర్‌లు సామలహేమ, సునీత, శైలజ, ప్రసన్నలక్ష్మీ పాల్గొన్నారు.

బండ్లగూడలో కుల గణను పరిశీలించిన మేయర్ లతాగౌడ్

బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న కుల గణనలో పాల్గొన్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్రలు.

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న కుల గణను మేయర్ మద్దెల లతాగౌడ్, కమీషనర్ శరత్‌చంద్రలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఎమ్యూనరేటర్లను నియమించామని, ప్రతీ ఒక్కరూ 150. నుంచి 170. కుటుంబాలకు సంబంధించిన సమగ్ర కుల గణన చేపడుతారని వివరించారు. ప్రజలు ఎమ్యూనిరేటర్లు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సహకరించాలని సూచించారు. ఇప్పుడు మీరిచ్చే వివరాల ప్రకారమే మీకు భవిష్యత్తులో రిజర్వేషన్లు అమలవుతాయని తెలిపారు. మూడు రోజుల పాటు ప్రతీ ఇంటికి స్టిక్కరింగ్ చేయిస్తామని, ఆ తరువాత ఈనెలాకరు వరకు కార్పోరేషన్ పరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి సర్వేను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

భూగర్భ డ్రైనేజి పనులు పరిశీలన

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని పిఅండ్‌టి కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్.

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ఏడో డివిజన్ పిఅండ్‌టి కాలనీలో రూ.31లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్ పనులను బుధవారం స్థానిక కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్కఉ సూచించారు. ఎన్నికల సమయంలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను పూర్తి చేశానని వివరించారు. భూగర్భ డ్రైనేజి, మంచినీటి పైపులు, వీధి దీపాలు, సీసీరోడ్లు, పార్కులు, జిమ్ములు, స్మశాన వాటిక, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కమ్యూనిటీ హాళ్లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేయించామన్నారు. కార్పోరేషన్ నిధులతో పాటు అదనపు నిధులను పెద్ద మొత్తంలో తీసుకువచ్చి ఏడో డివిజన్‌ను అభివృద్ధి చయడం జరిగిందని కార్పెరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ వివరించారు.

అడ్డగుట్టలో ప్రారంభమైన కులగణన సర్వే

అడ్డగుట్టలో కులగణన సర్వేలో పాల్గొన్న జిహెచ్ఎంసి ఏఈ తివారీ తదితరులు

అడ్డగుట్ట,నవంబర్ 6 ప్రభాతవార్త:

అడ్డగుట్ట డివిజన్‌లో బుధవారం జిహెచ్ఎంసి అధికారులు సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి ఏఈ తివారీ నేతృత్వంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు సతీష్, ఉమా, ససురేశ్, యూషుఫ్, కిషన్ సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట రాజు సాగర్, రామ్‌లీలా తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమ కాదు..సర్వేలో "కురుమ"గా నమోదు చేసుకోండి

-కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కురుమలందరూ కులగణన సర్వేలో తమ కులం పేరు "కురుమ "గా నమోదు చేసుకోవాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం రాష్ట్రంలోని కురుమలకు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మరోనేత క్యామ మల్లేష్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కురుమలు 5 లక్షలే ఉన్నారని ప్రచారం చేస్తున్నారని కానీ మహబూబ్ నాగర్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఐదేసి లక్షల చొప్పున ఉన్నారన్నారు. అలాగే వివిధ జిల్లాల్లో గెలుపోటములు నిర్ణయించే స్థాయిలో కురుమలు ఉన్నారన్నారు. ఈనేపథ్యంలో కురుమలను కురుమలుగానే గుర్తించాలన్నారు. కుల గణన చేసే సమయంలో అధికారులు గొల్లకురుమగా రాస్తున్నారని అది సరైన పద్ధతి కాదన్నారు. తమకులంలో చదువుకున్న వారు ముందుకు వచ్చి సర్వేలో కురుమ అని రాయించాలని సూచించారు. కురుమలందరూ సర్వేలో పాల్గొని పేర్లు నమోదు చేసుకోవాలని లేదంటే పిల్లలకు భవిష్యత్తులో అన్యాయం జరుగుతుంది. అలాగే తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలో జిల్లాకు నలుగురు చొప్పున ఏర్పాటు చేసుకుని తాము సైతం

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎగ్గెమల్లేశం, క్యామ మల్లేష్, బండారు నారాయణ తదితరులు

కుల గణన చేసి దాన్ని సీఎంకు అందజేస్తామన్నారు. ఈ విషయంపై 10న జరిగే రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. భారాస నేత క్యామ మల్లేష్ మాట్లాడుతూ గ్రామం నుంచి హైదరాబాద్ దాకా కొనసాగే ఈ కార్యక్రమం శుభ పరిణామమని దీనిపై ప్రజల్లో అవగాహన కలిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, నాయకులు కొండల్ రాజు, కొలుకుల నర్సింహ్మ, దేవర రాజేశ్వర్, ఎల్కాల కన్నా, పుష్ప నగేష్, వి.శంకర్, టి.అరుణ్‌కుమార్, ఎం.భూమన్న, బాలమణి, విజయ, ప్రకాశ్, శ్యామల, రాఘవేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

రివర్స్ స్కేటింగ్‌లో సమన్వితారెడ్డికి పది ప్రపంచ రికార్డులలో స్థానం

పేట్ బషీరాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త

రివర్స్ స్కేటింగ్ చేస్తూ కూచిపూడి నాట్య ప్రదర్శనలో సోలో కూచిపూడి డాన్స్ పర్ఫార్మెన్స్ విభాగంలో కట్ట సమన్వితారెడ్డి అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. స్పందనా నృత్యకేళి స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకులు డా.నామని రవి కుమార్ ఆధ్వర్యంలో డికెథ్లాన్, కొంపల్లిలో జరిగిన 10 ప్రపంచ రికార్డుల్లో స్థానం సాధించిన నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కె.వి.రమణారావు (ఫౌండర్ ప్రెసిడెంట్ భారత్ వరల్డ్ రికార్డు), డా.సత్యవోలు రాంబాబు (ఫౌండర్, సీఈఓ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్), డా.అస్మషాహీద (పీర్సన్ఫ్ స్కూల్ ప్రిన్సిపల్), ప్రపంచ రికార్డుల సమన్వయకర్త ప్రముఖ నాట్య గురువు డా.నామని రవికుమార్, డా.శ్రీకాంత్‌గౌడ్ తదితర అతిథుల సమక్షంలో పత్రాలను అందజేశారు. కట్ట సమన్విత రెడ్డికి 10 ప్రపంచ రికార్డులోన్ల అంటే భారత్ వరల్డ్ రికార్డ్స్, అమేజింగ్ కిడ్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, తెలుగు వరల్డ్ రికార్డ్స్, నేషనల్ అండ్ ఇంట

సమన్వితారెడ్డికి ఒకేసారి పది ప్రపంచ రికార్డులలో స్థానం

ర్నేషనల్ రికార్డు హోల్డర్స్ బుక్, చిల్డ్రన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,జీనియస్ గ్లోబల్ రికార్డ్స్,ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రికార్డు, వండర్ ఇండియా (భారత్) రికార్డు, హైరేజర్ వరల్డ్ రికార్డ్ ఇంటర్నేషనల్ తదితర ప్రపంచ రికార్డ్స్ స్థానం కల్పించిన నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కట్ట సమన్విత రెడ్డి తల్లిదండ్రులు నవి కాంత్‌రెడ్డి, మమతారెడ్డి అభినందనలు తెలిపారు.

ఇళ్ళస్థలాలు ఇప్పించే బాధ్యత జెఎసిదే

-ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త:

బిటిఎన్జీఓస్ గచ్చిబౌలి హౌజింగ్ సొసైటీ సభ్యులకు ఇళ్ళస్థలాలు ఇప్పించే బాధ్యత ఉద్యోగ జేఏసీదేనని టిఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్ స్పష్టం చేశారు. సొసైటీ సభ్యులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సొసైటీకి స్థలం కేటాయించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ టిఎన్జీవోస్ గచ్చిబౌలి హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మారం జగదీశ్ మాట్లాడుతూ సొసైటీని అప్రదిష్టపాలు చేసేందుకు కొంత మంది చేస్తున్న ప్రయత్నాల వల్ల సొసైటీకి నష్టమే జరుగుతుందని, ఫలితంగా సొసైటీలోని వేలా మంది సభ్యులు ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సభ్యులంతా సంఘటితంగా ఉండి సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్న వారి ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీని ఇబ్బంది పెట్టే పరిస్థితులను తీసుకురావద్దని సలహా ఇచ్చారు. గత ప్రభుత్వమే సొసైటీ స్థలం విషయంలో మెమో ఇవ్వడంతో ఆలస్యమైందని, దీనికితోడు కొంత మంది కోర్టుల్లో కేసులు వేస్తుండడంతో మరింత ఆలస్యమవుతోందని, గచ్చిబౌలి హౌజింగ్ సొసైటీ సమస్యను ఉద్యోగ జేఏసీ డిమాండ్లలో పెట్టడం జరిగిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికు సమస్యను వివరించడం జరిగిందని, సొసైటీ స్థలం ఎప్పటికైనా సభ్యులకే చెందుతుందని, త్వరలోనే ఈ విషయంలో తీపికబురు

ప్రసంగిస్తున్న ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్

వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సమస్యలను ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్‌గా విడదీసి పరిష్కారం దిశగా కృషి చేస్తోందని, ఫైనాన్షియల్ సమస్యలు కొద్దిగా ఆలస్యమైనా నాన్ ఫైనాన్స్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సొసైటీ సమస్య నాన్ ఫ

సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరలో చేపడతాం : కార్పొరేటర్

రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, నవంబర్ 6 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధి లోని అన్నపూర్ణ కాలనీలో మిగిలిపోయినసీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరలో చేపట్టబోతున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. బుధవారం కార్పొరేటర్ డివిజన్‌లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఘవేంద్రనగర్, అన్నపూర్ణ కాలనీలో దాదాపు అన్ని డ్రైనేజీ,మంచీనీటి, రోడ్ల సమస్యలను దాదాపు పరిష్కరించడం జరిగిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో మిగిలిపోయిన సీసీ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించామని మంజూరు అయిన వెంటనే పనులను ప్రారంభిస్తామని చెప్పారు తొందరలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి, భిక్షపతితో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రావణ్



బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్...

నేరేడ్‌మెట్,నవంబర్6,ప్రభాతవార్త: డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తానని 140 డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని విష్ణుపురి భజరంగ్ స్టోర్ నుండి వందేమాతరం లైబ్రరీ మీదుగా రాజీవ్‌గాంధీ నగర్ వరకు రూ. 2కోట్ల నిధులతో చేపడుతున్న బాక్స్‌డ్రైన్ పనులను ఆయన మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారిగా పరిష్కరిస్తానన్నారు. డివిజన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడమే తన లక్ష్యమన్నారు. అంతేకాకుండా రోడ్డును జేసిబితో చదును చేయించడం జరిగిందన్నారు. రాజీవ్‌గాంధీ నగర్‌లో చెత్త సేకరణ పట్ల శ్రద్ధ వహించాలని శానిటైజేషన్ అధికారులను ఆదేశించారు. గ్రీన్ వేస్ట్ ఎత్తాలని, చెత్త కొమ్మల్ని ట్రీమ్ చేయాలన్నారు. రోడ్డు ప్యాచ్ వర్కులు, స్ట్రీట్‌లైట్లు యుద్ధ ప్రాతిపదికన వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఇ నవీన్, ఎలక్ట్రికల్ ఏఇ వెంకటేష్, ఏఇ రాజు, హార్టికల్చర్ సూపర్‌వైజర్ రాజు, వెంకటేష్, రాజు, రమేష్, ఎస్.ఎఫ్ఏ గిరి, ప్రదీప్, మహేందర్, చారి, రవి, నాని, సంతోష్, గిరి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి రాంప్ పనులపై ప్రత్యేక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

నేరేడ్‌మెట్,నవంబర్6,ప్రభాతవార్త: మౌలాలి డివిజన్ పరిధిలోని మౌలాలి గుట్ట మీదకు దైవ దర్శనానికి వెళ్ళే భక్తుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాంప్ పనులపై బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 2021 సంవత్సరంలో వై.వి.ఆర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిసెంబర్ నాటికి పూర్తికి కావాల్సిన పనులు ఇప్పటికి కేవలం 50శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయని అన్నారు. మౌలాలి దర్గాను దర్శించుకోవడానికి వేల మంది భక్తులు రావడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాంప్ పనులు భద్రత ప్రమాణాలతో పాటించి, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రాజెక్టు డీఇ రేణుక, ఏఇ ప్రశాంత్, స్థానిక నాయకులు అమీనుద్దీన్, భాగ్యనంద్, ఉస్మాను ద్దీన్, ఇబ్రహీం, వంశీ, రజా అలీ, నవాబ్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలే మా మొదటి ఎజెండా

-కౌన్సిలర్ కోసికే ఐలయ్య

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కోసికే ఐలయ్య తదితరులు

త్యుర్కయంజాల్ నవంబర్ 6,ప్రభాతవార్త

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలోని 22వ వార్డు పరిధిలో కోటి రూపాయలతో చేపట్టే అండర్ డ్రైనేజ్ పనులకు బుధవారం కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఐలయ్య వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి సహకారంతో ఎలాంటి సమస్యలుఉన్న 22 వ వార్డు అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చారు. అదేవిధంగా 22వ వార్డులో మౌలిక వసతులు సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, ఇంటింటికి మంచినీళ్లు, విద్యుత్ వీధిలైట్లు, కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎం మోహన్ నాయక్, డాక్టర్ రాగ్యా నాయక్, మాజీ వార్డ్ నెంబర్ రాజు నాయక్, సాయి ప్రియ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, సత్యనారాయణ, శివాలయం పంతులు, వెంకట్రావు, శ్రీనివాస్ రెడ్డి,దూదిమెట్ల వెంకటేష్, బాయ్ ముత్కల శీను, వేముల శంకర్, ప్రవీణ్, పల్లె రాజు, ప్లంబర్ కృష్ణ, భాస్కర్ రెడ్డి, నల్లవెల్లి వెంకటేష్, శంకర్ నాయక్, శేఖర్ రెడ్డి, సత్యం, బోరో నాయక్, రాములు, భాస్కర్, ఎండి షఫీ, నాగరాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టం మాయం ఘటనపై విచారణ చేయించాలి

సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ ప్రధాన రహదారిలో గతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సామగ్రి మాయమైన ఘటనపై కార్పొరేషన్ తరపున విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళ గూడెం రామకృష్ణారెడ్డి కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట్ మెయిన్ రోడ్డులో పాత గ్రామ పంచాయతీ చౌరస్తా నుండి అల్మాస్‌గూడ వైపు మలుపు రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారనీ అయితే ఇటీవల జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దాని ని తొలగించి తిరిగి ఏర్పాటు చేయలేదని కమీషనర్‌కు వివరించారు. దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదనీ ఇంతకీ తొలగించిన లైటింగ్ సిస్టం, సామగ్రి ఎక్కడ ఉందనీ ఉంటే దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు ప్రవీణ్‌గౌడ్, వపన్, శివ, మల్లెల మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో హామీలు ఆటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న సబితాఇంద్రారెడ్డి, రాధాధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మి, షాది ముబారక్‌లకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తానని హామీ ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి విమర్శించారు. సరూర్‌నగర్ తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డితో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయలేదని, గత ప్రభుత్వంలో కేసీఆర్ తీసుకొచ్చిన కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు ఆపకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 44 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉంటే 22 లక్షల మందికే రుణమాఫీ చేసి అందరికీ చేశామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.ప్రస్తుతం చేస్తున్న కులగలను పారదర్శకంగా చేయించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్గొండ నుంచి పాదయాత్ర కాకుండా మూసీ నది ప్రారంభమయ్యే చోటు నుండి పాదయాత్ర చేయాలని సూచించారు. పేద ప్రజల ఇండ్ల మీదికి బుల్డోజర్లు పంపించి కూల్చివేయడం దారుణమన్నారు. అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వంలో సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, తాహసిల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తాసిల్దార్ జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కెపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కొండల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, ఋషి, రమేష్, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో 'కుమ్మర' పేరునే నమోదు చేయించుకోవాలి

సమావేశంలో పాల్గొన్న కుమ్మర సంఘం రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నడికుడ జయంత్‌రావు, మల్కాజ్‌గిరి దయానంద్

సైదాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో కుమ్మర కులస్తులు తమ కులం పేరును కుమ్మర అని మాత్రమే నమోదు చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్‌లు కోరారు. సరూర్‌నగర్‌లోని కుమ్మర సంఘ భవనంలో నడికుడ జయంత్‌రావు, మల్కాజ్‌గిరి దయానంద్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహించే కుల గణన ద్వారా కుమ్మర కుల జనాభా ఎంత అనేది ఖచ్చితమైన నిర్ధారణ జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు సర్వే కోసం వచ్చి వివరాలు సేకరించే సమయంలో తప్పని సరిగా గజిట్‌లో ఉన్న విధంగా కులము పేరును కుమ్మర అని వ్రాయించుకోవాలని సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వం కుల సర్వేనే కాకుండా సామాజిక, రాజకీయ తదితర అంశాలపై కూడా సర్వే చేపడుతుంది కాబట్టి కుమ్మర యువకులు, విద్యావంతులు సమగ్ర సర్వే అధికారులు వచ్చినప్పుడు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండల, గ్రామ స్థాయిలో వాలంటరీలుగా పనిచేసి కులం పేరును కుమ్మరగా నమోదు చేసుకునేలా పనిచేయాలని సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిని స్వగ్రామాలకు రప్పించి కుమ్మర కుల గణనను నమోదు చేయించాలని కోరారు. కుమ్మరకు బదులుగా వేరే పర్యాయ పదాలు నమోదు చేయిస్తే కుమ్మరుల సంఖ్య తక్కువగా నమోదు అయి భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు పొందే అవకాశం కోల్పోయే ప్రమాదముందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సమావేశంలో కోరారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి : మేయర్ పారిజాత

బడంగ్‌పేట్‌లో ఇంటికి సర్వే స్టిక్కర్‌ను అతికిస్తున్న మేయర్ పారిజాత ,చిత్రంలో కమీషనర్ సరస్వతి, కార్పొరేటర్లు ఉన్నారు.

సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు సహకరించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే, కుల గణనకు సంబంధించిన ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్‌లోని ఎస్‌సి కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సర్వేల ద్వారా కుటుంబాల వివరాలు, వాటి ఆర్థిక, ఉపాధి, రాజకీయ విషయాలపై ప్రభుత్వానికి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ ప్రజలు స్వచ్ఛందంగా సర్వేలో నిర్దేశించిన వివరాలన్నీ తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు. తెలంగాణలో చేపడుతున్న ఈ సర్వే దేశానికే ఆదర్శమవుతుందని ఆమె పేర్కొన్నారు.

ఈ నెల 18వ వరకు సర్వే: కమీషనర్ సరస్వతి

కార్పొరేషన్‌లో ఈ నెల 18వ తేదీ వరకు సర్వే జరుగుతుందని కమీషనర్ సరస్వతి వెల్లడించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్ళి యజమానుల పేర్లు, ఇళ్ళ నెంబర్లు నమోదు చేసుకొని సదరు ఇళ్ళకు స్టిక్కర్లు అతికిస్తారని వివరించారు. అనంతరం 9 నుండి 18వ వరకు నిర్దేశించిన ఇళ్ళకు వచ్చి కుటుంబాల సర్వే, కుల గణన చేస్తారని ఆమె పేర్కొన్నారు. కార్పొరేషన్‌ను 373 ఎన్యూమరేటర్ల బ్లాకులుగా విభజించామనీ ప్రతి బ్లాకులో 150 ఇళ్ళకు ఎన్యూమరేటర్ వెళ్ళి వివరాలు సేకరిస్తారని ఆమె తెలిపారు. మొత్తం 38 మంది సూపర్‌వైజర్లు నియమించామనీ నోడల్ అధికారిగా ఎన్.నర్సింహారెడ్డి వ్యవహరిస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఇలు జ్యోతిరెడ్డి, నర్సింహరాజు, స్థానిక కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళ గూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, గూడెపు ఇంద్రసేన, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదుకు స్పందన : ఆనంద్‌గౌడ్

సభ్యత నమోదులో పాల్గొన్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్

ఎల్.బి.నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఆర్.కె.పురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్లో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బిబిఆర్ వేణు, బిజెపి గీతా సెల్ కోకన్వీనర్ కిరణ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, బుక్క రమేష్, డివిజన్ అధ్యక్షులు ముంత రాములుయాదవ్, సిద్దుముదిరాజ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, జనార్దన్ ,సైదయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఉపకమిషనర్

సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉప కమిషనర్ సుజాత, పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సరూర్‌నగర్ డివిజన్ ఉపకమిషనర్ సుజాత కోరారు. ఇంటింటి కుటుంబ సర్వేను ఉపకమిషనర్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్‌కాలనీలో బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి వివరాలను సేకరించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సర్వేకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఇంటి నుంచి సర్వేను ప్రారంభించారు.

తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్ళ లాంటివి : టిటిడి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి

పాలకమండలి సభ్యులు నన్నూరు నర్సిరెడ్డిని సన్మానిస్తున్న టీజీకే బృందం

కుషాయిగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త: తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళ లాంటివి అని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సబ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి పేర్కొన్నారు. టిడిపి ఆవిర్భావం నుండి పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి పాలకమండలి సబ్యులుగా తెలంగాణ వ్యక్తిని నియమించారు. టిడిపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు టీజీ కె మూర్తి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు నాగభైరవ సాంబశివరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి నాగార్జున, పసల ప్రసాద్, దేవినేని శ్రీను ,రామ్మోహన్, శివానంద్, రిలయన్స్ శ్రీను, ముువ్వ వేణు, కనకమెడల రాంబాబు, సూర్ణం రాజేష్, శ్రీరాములు, సాంబశివరావు, మేక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణనను విజయవంతం చేయాలి : మేయర్

సర్వే ప్రక్రియను ప్రారంభించి ప్రసంగిస్తున్న మీర్‌పేట్ మేయర్ దుర్గ, చిత్రంలో ఎమ్మార్వో ఇందిరాదేవి, కమీషనర్ జ్ఞానేశ్వర్ తదితరులు

సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రభుత్వం తరపున తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనను విజయవంతం చేయాలని మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ కార్పొరేషన్ ప్రజలను కోరారు. కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ మిథిలానగర్ కమ్యూనిటీ హాల్ వద్ద బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆమె సర్వే ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె డివిజన్‌లోని ప్రజల వద్దకు అధికారులు, ఎన్యూమరేటర్లతో కలిసి వెళ్ళి సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్వే ఉద్దేశ్యాన్ని గుర్తించి ప్రజలు సహకరించాలని కోరారు. ఇళ్ళ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సర్వేలో పేర్కొన్న అన్ని వివరాలను తెలియజేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్వార్వో ఇందిరా దేవి, కమీషనర్ జ్ఞానేశ్వర్, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆర్.ఓ డి.చంద్రశేఖర్‌రెడ్డి, మెప్మా ఇంఛార్జి లక్ష్మయ్య, నర్సింహ, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షురాలు హారతి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి

-ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

చెక్కులు అందుకున్న మహిళలతో సబితా ఇంద్రారెడ్డి, రాధ ధీరజ్ రెడ్డి తదితరులు

హుడా కాంప్లెక్, నవంబర్ 6 ప్రభాతవార్త

కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లక్ష రూపాయలు చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని విద్యా శాఖ మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం సరూర్ నగర్ తహసిల్దార్ కార్యాలయం లో ఆర్కే పురం , సరూర్ నగర్ డివిజన్ ల లబ్ధిదారులకు చెక్ ల పంపిణీ కార్యక్రమం కు అమే ముఖ్య అతిథిగా హాజరై ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డ కు ఆసరాగా ఉంటది అనే ఉద్యేషం తోనే కేసీఆర్ కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకాలు తీసుక రావడం జరిగింది అని తెలిపారు. 42 కళ్యాణ లక్ష్మి, 12 షాది ముభారక్ చెక్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్ డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గము బి అర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, లోక సాని కొండల్ రెడ్డి, దర్పల్లి అశోక్, రాజేష్, పెండ్యాల నగేష్, ఎం.డి.సలీం, కంచర్ల శేఖర్, రిషి , రఘు రెడ్డి, స్వప్న రెడ్డి, సుధ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన యాదిరెడ్డి

తుర్కయంజాల్ నవంబర్ 6(ప్రభాతవార్త) దీపావళి పండుగ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. త్వరలోనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేరుస్తాం మని ఇచ్చిన మాట మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఉద్యమకారులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోసు పల్లి వీరేశం, జనిగె విష్ణువర్ధన్, కారింగుల నరేందర్ గౌడ్, దుగ్గాణి శ్యామల,కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి : పోల్కం శ్రీనివాస్

ఎ ఐ సి సి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి వస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,నవంబర్ 6, ప్రభాతవార్త :

ఏ ఎం ఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసిసి జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏఎంఎస్ టెండర్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించకుండా తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగు దేశం, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగిన పాత విధానాన్ని అమలులోకి తీసుకురావాలని కోరారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలు మేరకు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి : కౌన్సిలర్

తుర్కయంజాల్ నవంబర్ 6 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల సేవలు వేల కట్టలేనివని వారికి కావలసిన సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ సొంత ఖర్చుతో మున్సిపల్ సిబ్బందికి దసరా, దీపావళి సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపాలిటీ సి